# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 389 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.07.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సీ ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## ఇకపై నెలకు రెండు సార్లు క్యాబినెట్ మీటింగ్స్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6**

మంత్రివర్గ సమావేశాలపై సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇక నుంచి నెలకు రెండు సార్లు క్యాబినెట్ మీటింగ్స్ పెట్టాలని (మొదటి, మూడో శనివారం) నిర్ణయించారు. అలాగే సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తానని తెలిపారు.

## సీఎం రేవంత్, మీనాక్షి నటరాజన్ కీలక భేటీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6**

సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ సమావేశమయ్యారు. సీఎంనివాసంలో గంట పాటు జరిగిన ఈ కీలక భేటీలో తాజా రాజకీయ పరిస్థితుల గురించి ముఖ్యంగా చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే క్యాబినెట్ విస్తరణ, పీసీసీ కమిటీల నియామకంపైనా వీరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.

## కేసీఆర్‌ను ఈటల ఇరికిస్తారా ?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6**

ఈటల రాజేందర్ కాళేశ్వరం అక్రమాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరయ్యారు. ఆయన ఇచ్చే స్టేట్‌మెంట్ చాలా కీలకం. ముఖ్యంగా అంతా కేసీఆరే చేశారని ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు వాంగ్మూలాలు ఇచ్చారని ప్రచారం జరుగుతున్న సమయంలో ఈటల రాజేందర్ చెప్పే విషయాలు కీలకం. ఆయన కూడా కేసీఆరే అంతా చేశారని అంటే.. బీఆర్ఎస్ చీఫ్‌గా గడ్డు పరిస్థితులు ఎదురు కావొచ్చు. కాళేశ్వరం రీ డిజైన్ సమయంలో ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రి. ఆయనే నిధుల విడుదలకు సంతకాలు చేశారు. నిజానికి కేసీఆర్ సీఎంగా ఉంటే.. మంత్రులకు చెప్పిన చోట సంతకాలు చేయడం తప్ప మరో స్వేచ్ఛ ఉండదని అంటారు. కానీ ఏం జరుగుతుందో విషయాలన్నీ తెలుస్తాయి. ఈటలకు ఇంకా బాగా తెలుస్తాయి. ఈ విషయాలు ఆయన కాళేశ్వరం కమిషన్ ముందు చెబుతారా లేదా అన్నదే ఇప్పుడు హాట్ టాపిక్. ఒకప్పుడు ఈటల రాజేందర్, కేసీఆర్ సన్నిహితులు. కానీ తర్వాత ఈటల రాజేందర్ ను పార్టీ నుంచి పంపడానికి కేసీఆర్ చాలా కుట్రలు చేశారు. తప్పుడు ప్రచారాలు చేయించి.. ఎస్సీల భూముల్ని కబ్జా చేశాడని నిందలు వేయించారు. చాలా



ఆరోపణలు చేశారు. చివరికి పార్టీ నుంచి బయటకు పంపారు. అతి కష్టం మీద ఈటల రాజేందర్ .. తన రాజకీయ భవిష్యత్‌ను కాపాడుకున్నారు. ఆ కోపం ఇంకా మనసులో ఉంటే మాత్రం కేసీఆర్ గురించి కీలక విషయాలు చెబుతారని.. లేకపోతే తాను కూడా ఇరుక్కుంటానని ఫీలయితే మాత్రం.. అంతా నిబంధనలకు అనుగుణంగానే జరిగిందని చెప్పే అవకాశం ఉంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కేసీఆర్ కు వ్యతిరేకంగా స్టేట్ మెంట్ ఇచ్చినట్లుగా బయట ప్రచారం జరగకపోతే ఆయనకు సమస్యలు రావొచ్చు.

## 500 మంది జనాభా 3 కిలోమీటర్ల దూరం ఉంటేనే కొత్త పంచాయితీ

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ ,6**

కొత్త పంచాయతీల ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తున్నది. గత ప్రభుత్వం ఇష్టమొచ్చినట్లు పంచాయతీలు ఏర్పాటు చేయడంతో ఎన్నో సమస్యలు వస్తున్నాయని ఆరోపిస్తున్నది. ఈ మేరకు కొత్త పంచాయతీల ఏర్పాటుకు పక్కా గైడ్లైన్స్ రూపొందించి ముందుకెళ్లాలని నిర్ణయించింది. ప్రధానంగా 500 కంటే తక్కువ జనాభా ఉన్న పల్లెలను పంచాయతీలుగా మార్చడంతో ప్రభుత్వానికి అదనపు భారమే తప్ప ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని ఆఫీసర్లు చెప్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కొత్త పంచాయతీల ఏర్పాటు కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధుల నుంచి ప్రభుత్వానికి పెద్దసంఖ్యలో ప్రతిపాదనలు వచ్చాయి. కొత్త పంచాయతీలు ఏర్పాటు చేస్తామని అసెంబ్లీ ఎన్నికల టైమ్లో హామీ ఇచ్చినట్లు నేతలు చెప్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై వీళ్లంతా ఒత్తిడి తీసుకొస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కొత్త పంచాయతీల కోసం 250 వరకు పంచాయతీరాజ్శాఖకు దరఖాస్తులు వచ్చాయి. అప్లికేషన్లతో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీల సిఫార్సు లేఖలు కూడా జతచేసి ఉన్నాయి. దీనిపై పంచాయతీరాజ్శాఖ అధికారులు క్షేత్రస్థాయి నుంచి వివరాలు తెప్పించారు. చాలా దరఖాస్తులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లేకపోవడంతో పెండింగ్ లో పెట్టినట్లు తెలిసింది.

**3 కిలో మీటర్ల దూరం ఉండాలి**

రాష్ట్రంలో ప్రస్తుతం 12,777 గ్రామ పంచాయతీలు ఉ




న్నాయి. కొత్త పంచాయతీల కోసం సుమారు 250 దరఖాస్తులు రాగా.. అందులో 37 గ్రామాల్లో మాత్రమే 500 జనాభా ఉన్నట్లు తేలింది. మిగిలిన గ్రామాల్లో 500లోపు జనాభా ఉంది. వికారాబాద్ జిల్లాలోని ఓ నియోజకవర్గంలో కేవలం 90 కుటుంబాలు ఉన్న ఓ పల్లెను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని అక్కడి ఎమ్మెల్యే సిఫార్సు లేఖ పంపినట్లు తెలిసింది.

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం.. కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేయాలంటే కనీసం 500 జనాభా ఉండాలని, పల్లెకు, పల్లెకు మధ్య 3 కిలో మీటర్ల దూరం ఉండాలని పంచాయతీరాజ్ చట్టంలో స్పష్టంగా ఉంది. దీంతో ఇలాంటి దరఖాస్తులను పెండింగ్ లో పెట్టారు. త్వరలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి కొత్త పంచాయతీల ఏర్పాటు సాధ్యం కాదని పంచాయతీరాజ్ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## అమరావతిలో జియో డేటాబేస్

**నివాస్ న్యూస్ ప్రతినిది**

అమరావతి బ్యూరో : అమరావతి రాజధాని పరిధిలో ఆస్తుల చిట్టాను ఆధునీకరించనున్నారు. దీనికోసం జియోడేటా బేస్ ద్వారా పూర్తి సమాచారాన్ని సేకరించనున్నారు. ప్రస్తుతం ప్రపంచబ్యాంకు అప్పు తీసుకుంటున్న ప్రభుత్వం తిరిగి చెల్లింపునకు రాజధాని పరిధిలో పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రత్యేకంగా చూపించారు. దీనికోసం ఇప్పుడున్న 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉన్న భూములు, ఆస్తుల వివరాలనూ డిజిటలైజ్ చేయనున్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్లు, భవనాలు, వ్యక్తిగత ఆస్తులకు ప్రత్యేక నెంబర్లు కేటాయించనున్నారు. దీనికోసం మూడుదశల్లో డ్రోన్ సర్వే నిర్వహిస్తారు.

## అత్యంత విషమంగా ఎమ్మెల్యే మాగంటి ఆరోగ్యం

**నివాస్ న్యూస్ ప్రతినిధి** తెలంగాణ : జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ నేత మాగంటి గోపీనాథ్ (62) ఆరోగ్యం అత్యంత విషమంగా ఉంది. ఆయనకు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. గురువారం సాయంత్రం ఇంట్లో ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు 4 గంటల 35 నిముషాలకు ఏఐజీకి తరలించారు. కార్డియాక్ అరెస్టుకు గురైనట్లు వైద్యులు తెలిపారు. సీపీఆర్ చేయడంతో తిరిగి గుండె కోట్టుకోవడం, నాడి, బీపీ సాధారణ స్థితికి రావడంతో, ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు తెలిపారు. 48 గంటల తర్వాత ఆయన ఆరోగ్యంపై బులెటిన్ విడుదల చేసే అవకాశం ఉంది. కొన్నాళ్లుగా మాగంటి కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నారు. మూడు నెలల క్రితం కూడా ఏఐజీలో చేరారు. అప్పట్లో డయాలసిస్ చేయించుకున్నట్లు సమాచారం. మాగంటికి గుండెపోటు వచ్చిన సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, నామా నాగేశ్వరరావు, కేపీ వివేకానందగౌడ్, మాధవరం కృష్ణారావు, దాసోజు శ్రవణ్, పార్టీ కార్యకర్తలు హుటాహుటిన ఆస్పత్రికి చేరుకున్నారు.










# కార్మికుడి కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం అందించిన కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి




**బొల్లారం: జూన్ 6 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

బొల్లారం మున్సిపల్ శాఖ లో ఉద్యోగిగా పని చేస్తూ అకాల మరణం చెందిన దేవయ్య ఇంట్లో వివాహానికి బొల్లారం బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆర్థిక సహాయం అందించారు. మున్సిపల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న దేవయ్య ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందాడు. అతనికి భార్య,ఒక కొడుకు, ఇద్దరు కుమార్తెలు. అతని భార్యకు దీర్ఘ కాలిక వ్యాధి వలన కంటి చూపు లోపం కారణంగా ఇంటికే పరిమితం అయ్యింది కాగా ఇటీవల ఒక కుమార్తె కు వివాహం నిశ్చయం అయ్యింది దీంతో ఆ కుటుంబ పరిస్థితి తెలుసుకున్న కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి వివాహానికి తన వంతుగా రూ 15 వేలు సహాయం అందించారు. ఇంటి యజమానిని కోల్పోయిన తమ కుటుంబానికి అండగా నిలిచి, వివాహానికి ఆర్థిక సహాయం అందించిన ఆనంద్ కృష్ణారెడ్డి కి ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# గీత కార్మికుడు మల్లేష్ గౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలి.



**పాలమూరు. జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్.**

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ బిజ్వార్ మహేష్ గౌడ్ ..నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం. సిర్సవాడకు చెందిన గీత కార్మికుడు మల్లేష్ గౌడ్ కుటుంబాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ గౌడ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మహేష్ గౌడ్ కోరారు.శుక్రవారం ఆయన మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గురువారం మల్లేష్ గౌడ్(42) గీత వృత్తి పనిచేస్తున్న క్రమంలో తాటి చెట్టుపైకి ఎక్కి గీస్తున్న సమయంలో అతని నడుముకు ఉన్న కట్టు ఊడిపోవడంతో చెట్టు పైనుంచి కింద పడి ప్రమాదవశాత్తు మరణించాడని తక్షణమే వారి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించి ఇందిరమ్మ ఇల్లు తో పాటు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించే విధంగా భరోసా కల్పించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.మల్లేష్ గౌడ్ కు భార్య,కుమార్తె, కుమారుడు ఉన్నారని వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో గీత కార్మిక సంఘం నాయకులు వెంకప్ప గౌడ్,రవి గౌడ్, సురేందర్ గౌడ్,నారాయణ గౌడ్,నరసింహం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీవారి మెట్టు వద్ద దర్శన టోకెన్ల జారీ నిలిపివేత




**తిరుమల నివాస్ న్యూస్ జూన్ 6**

అలిపిరిలోని భూదేవి కాంప్లెక్స్ వద్ద టోకెన్ల జారీ నేటి సాయంత్రం 5గంటలకు భూదేవి కాంప్లెక్స్ లో టోకెన్ల జారీ ప్రారంభం నేటి సాయంత్రం టోకెన్లు పొందిన భక్తులకు రేపు శ్రీవారి దర్శనం భూదేవి కాంప్లెక్స్ వద్ద ప్రత్యేకంగా పది కౌంటర్ల ఏర్పాటు టోకెన్లు పొందిన భక్తులకు ఉచిత బస్సులను అందుబాటులో ఉంచుతున్న టిటిడి భూదేవి కాంప్లెక్స్ వద్ద టోకెన్లు పొందిన భక్తులు శ్రీవారిమెట్టు మార్గంలోని 1200మెట్టు వద్ద స్కానింగ్ తప్పనిసరి.

# జగిత్యాలబక్రీద్ ను శాంతియుతంగా జరుపుకోవాల



**జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ జూన్ 6**

బక్రీద్ పండగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బక్రీద్ పండగ నేపథ్యంలో జిల్లాలోని ప్రధాన కూడళ్లలో, మసీదులు, మార్కెట్ ప్రాంతాలు, టవర్ సర్కిల్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్స్ ను జిల్లా ఎస్పీ శుక్రవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, ఎస్ఐ కిరణ్ కుమార్ ఉన్నారు.

# నేడు కాళేశ్వరం కమిషన్ విచారణకు ఈటల



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6**

నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ తుదిదశ విచారణ ప్రారంభంకానుంది. ఈసారి ప్రజా ప్రతినిధులను కమిషన్ ప్రశ్నించనుంది. ఇవాళ విచారణకు ప్రస్తుతం బి జె పి ఎం.పీగా ఉన్న ఈటల రాజేందర్ హాజరుకానున్నారు. ఆర్థిక, విధాన నిర్ణయాలు, బ్యాంకు గ్యారంటీల విడుదల, అంచనాల పెంపుపైనా ప్రశ్నించే అవకాశముంది. ఈ నెల 9న హరీశ్రవు, 11న కెసిఆర్ విచారణకు హాజరవ్వనున్నారు. ఇప్పటికే రిటైర్డ్ ఈ ఎన్ సిలు, అధికారులు, ఇంజినీర్ల స్టేట్మెంట్లు కమిషన్ తీసుకుంది.


# ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన ప్రారంభం



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6**

J&Kలో చినాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనను ప్రధాని మోదీ ప్రారంభించారు. కట్రా-కశ్మీర్ వందే భారత్ రైలు తొలిసారిగా ఈ బ్రిడ్జిపై నుంచి పరుగులు తీసింది. ఉదంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లింక్లో భాగంగా దీన్ని నిర్మించారు. కట్రా-కశ్మీర్ వందే భారత్ రైలు సేవలు రేపటి నుంచి ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. దీంతో పాటు రూ.46 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను కూడా PM ప్రారంభించనున్నారు.

# హైదరాబాద్ లో జంట హత్యల కలకలం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6**

రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జన చైతన్య ఫేజ్ -2 లోని అబ్రిజ్ రెసిడెన్సీ అపార్టుమెంటులో నివాసముంటున్న వృద్ధ దంపతులు షేక్ అబ్దుల్లా (70), రాజ్వాన (65) లను దారుణంగా హత్య చేసిన దుండగులు రక్తపు మడుగుల్లో పడి ఉన్న దంపతులను గమనించి, పోలీసులకు సమాచారం ఇచ్చిన స్థానికులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

# యాదగిరిగుట్టగా మారుస్తామన్నాం మార్చాం సీఎం రేవంత్



**యాదాద్రి జిల్లా నివాస్ న్యూస్ జూన్ 6**

తెలంగాణ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైందని సీఎం రేవంత్ అన్నారు. యాదాద్రి(డి) తిరుమలాపూర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం వ్యాఖ్యానించారు. 'గతంలో యాదగిరిగుట్ట పేరును మార్చి యాదాద్రి చేశారు. అధికారంలోకి వస్తే యాదగిరిగుట్టగా మారుస్తామన్నాం. భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయంలో పనులు చేపట్టాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత పదేళ్లలో ప్రాజెక్టులు ఎందుకు పూర్తికాలేదు?' అని ప్రశ్నించారు.

# నకిలీ పురుగు మందులు,విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు





**వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి**

రెండు వేర్వేరు సంఘటనల్లో అమాయక వ్యవసాయదారులను లక్ష్యంగా చేసుకోని ప్రముఖ కంపెనీల పేర్లతో పాటు గడువు తీరిన పురుగు మందులు, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న రెండు ముఠాలకు చెందిన ఏడుగురిని ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్ మరియు పరకాల, గీసుగొండ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. ఈ రెండు ముఠాల నుండి పోలీసులు సుమారు 63లక్షల 62వేల రూపాయల విలువ గల నకిలీ, కాలం తీరిన పురుగు మందులు, 166 కిలోల నకిలీ విత్తనాలు, 8వందల లీటర్ల గడ్డి మందుతో పాటు, నకిలీ పురుగు మందుల తయారీకి అవసమయిన సామగ్రితో పాటు ఏడు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1) జయదీప్ గౌతమ్, వయసు 33, మేడ్చల్ మల్కాజిగిరి,2) ముద్దంగుల ఆదిత్య ,వయసు 32, మోహిదీపట్నం హైదరాబాద్, 3) మాచబోయిన తిరుపతి, వయసు 35, నాగారం గ్రామం పరకాల మండలం. 4) అన్నం కుమారస్వామి ఇవయసు 42, పాపయ్యపల్లి చేల్వూర్ గ్రామం ములుగు ఘన్‌పూర్ మండలం.5.బెరి రెడ్డి మర్రి రెడ్డి, వయుస్సు 42, ఎల్కతుర్తి హవేలీ,గీసుగొండ మండలం,వరంగల్ జిల్లా, 6.తుమ్మ గుండ్ల సందీప్ రెడ్డి, వయస్సు 37, సంగారెడ్డి జిల్లా, 7.తుమ్మగుండ్ల విజయ్ జోసెఫ్, వయస్సు 36, సంగారెడ్డి జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలు వెల్లడిస్తూ..పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ మరియు పరకాల పోలీసులు,వ్యవసాధికారులు సంయుక్తంగా కలిసి ప్రధాన నిందితుడు నాగారం చెందిన మాబొయిన తిరుపతి ఇంటిపై పోలీసులు దాడి చేసి నకిలీ, కాలం తీరిన పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుడిని పోలీసులు విచారించగా నిందితుడు ఇచ్చిన సమచారంతో పోలీసులు హైదరాబాద్‌లో మోహిదీపట్నం ప్రాంతంలో నకిలీ పురుగు మందులు తయారు చేస్తున్న గొదాంపై దాడి చేసి పోలీసులు సుమారు 57లక్షల 44వేల రూపాయల నకిలీ,కాలం తీరిన పురుగు మందులను స్వాధీనం చేసుకోవడంతో పాటు జయదీప్ గౌతం, ఆదిత్య,కుమార స్వామిలను పోలీసులు అరెస్టు చేసారు మరో సంఘటనలో పోలీసులకు అందిన సమాచారంతో గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎల్కతుర్తి హవేలీ ప్రాంతంలో బెరి రెడ్డి మర్రి రెడ్డి ఇంటిపై దాడి చేసి ఒక కిలో నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకొని నిందితుడిని పోలీసులు విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారం సంగారెడ్డి జిల్లా చింతల చేరువు గ్రామానికి చెందిన తుమ్మగుండ్ల సందీప్ రెడ్డి, తుమ్మగుండ్ల విజయ్ జోసెఫ్ ఇండ్ల సుమారు 6లక్షల 18వేల రూపాయల విలువ గల 166 కిలోల నకిలీ విత్తనాలతో పాటు 8వందల లీటర్ల గడ్డి మందును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.

నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచన టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూధన్, పరకాల, మామూనూర్ ఏసిపి వెంకటేష్ లు సతీష్ బాబు, ఇన్స్‌స్పెక్టర్లు బాబులాల్,సార్లరాజు,రంజిత్, పరకాల ఇన్స్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, ఏఏఓ సల్మాన్ పాషాతో పాటు, టాస్క్‌ఫోర్స్,పరకాల పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ మీడియా సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు

# భూత్పూర్ రిజర్వాయర్ సంగం బండ ప్రాజెక్టుకు నీటిని విడుదల చేసిన. ఎమ్మెల్యే





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. మక్తల్ నియోజకవర్గం చిన్నగోపులాపూర్ స్టేజ్-1 నుండి నేడు ఓపెన్ కెనాల్ ద్వారా భూత్పూర్ రిజర్వాయర్, సంగంబండ ప్రాజెక్టుకు నీటిని విడుదల చేసిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా" వాకిటి శ్రీహరి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎగువన ఉన్న మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాలకు గాను భీమా నది ఎక్కువగా మారడంతో జూరాల ప్రాజెక్టులో నీటి సామర్థ్యం పెరగడంతో మన మక్తల్ నియోజకవర్గం లోని రాజీవ్ ఎత్తిపోతల పథకం స్టేజి-1 నుండి నేడు నీటిని విడుదల చేయడం జరిగిందని అన్నారు

ఇప్పటివరకు స్టేజ్ -1 మూడు పంపులు ఉండగా ఇప్పటివరకు కేవలం రెండు పంపులు మాత్రమే ఉపయోగంలో ఉండగా మూడవ పంపు 2018 ఉంది నిరూప యోగంగా ఉండగా అందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడవ పంపు గాను గత సంవత్సరం డిసెంబర్లో ఒక కోటి నాలుగు లక్షల రూపాయల నిధులను మూడో పంపు మరమ్మత్తుల నిమిత్తం నిధులను విడుదల చేయడం జరిగిందని అన్నారు గత సంవత్సరం జూన్ 13న నీటిని విడుదల చేయగా ఈ సంవత్సరం ఒక వారానికి ముందే నీటిని విడుదల చేయడం జరిగిందని అందుకు స్టేజ్ వన్ లోని సాంకేతికపరమైన యంత్రాలను

పూర్తిస్థాయిలో ఆధునీకరణ చేసే అన్ని యంత్రాలను పనిచేసే విధంగా ఏర్పాటు చేయడానికి నిధులు సమకూర్చినటువంటి భారీ నీటిపారుదల శాఖ మంత్రి గౌరవనీయులు పెద్దలు ఉత్తంకుమార్ రెడ్డి కి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పెద్దలు యనుమల్ల రేవంత్ రెడ్డి కి మక్తల్ నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు మరియు చుట్టుపక్కల గ్రామాల రైతులు సంబంధిత ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా ప్రారంభమైన డిఎస్‌సి పరీక్షలు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

భీమవరం : జిల్లాలో మెగా డిఎస్‌సి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరిగాయి. గంట ముందుగానే అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి రావడంతో వాళ్లకు సంబంధించిన పత్రాలను పరిశీలించి కేంద్రంలోకి అనుమతించారు. జిల్లాలో భీమవరంతోపాటు మిగిలిన ప్రాంతాల్లో ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం భీమవరం డిఎన్‌ఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రంలో పరీక్ష జరిగింది. మిగిలిన కేంద్రాల్లో పరీక్ష జరగలేదు. ఉదయం పరీక్షకు 110 మంది హాజరు కావాల్సి ఉండగా వంద మంది హాజరయ్యారు. 10 మంది గైర్హాజరయ్యారు. మద్యాహ్నం 110 మందికి 97 మంది హాజరయ్యారు. 13 మంది గైర్హాజరయ్యారు. 89.54 శాతం హాజరు నమోదైంది. ఏవిధమైన మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని కలెక్టర్ చదలవాడ నాగరాణి, డిఇఓ నారాయణ ప్రకటించారు. భీమవరం డిఎన్‌ఆర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ నాగరాణి ఆకస్మికంగా పరిశీలించారు. కలెక్టర్ వెంట డిఇఓ ఇ.నారాయణ, చీఫ్ సూపరింటెండెంట్ తంగిరాల హరి ఆనంద్ ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.అంజన్ కుమార్ ఉన్నారు.

# రాబోయే 4 నెలలు నాలాలపై స్పెషల్ డ్రైవ్ హైడ్రా రంగనాథ్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6**

హైదరాబాద్‌లోని నాలాలపై రాబోయే 4 నెలలు స్పెషల్ డ్రైవ్ చేపడతామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. నాలాలపై అక్రమంగా నిర్మించిన కమర్షియల్ భవనాలను తొలగిస్తామని, పేదల నిర్మాణాల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. శుక్రవారం రసూల్ పురా, ప్యాట్నీ సెంటర్‌లోని నాలా ఆక్రమణలను కూల్చేశామని చెప్పారు. హైడ్రా కూల్చివేతల్లో భాగస్వామ్యమై జి హెచ్ ఎం సి, కంటోన్మెంట్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పర్యవేక్షించారు.

# గంజాయి సీజ్ నిందితుని అరెస్ట్




**అశ్వాపురం మండలం నివాస్ న్యూస్ జూన్ 6**

అశ్వాపురం మండలం గొల్లగూడెం సీతారామ కెనాల్ బ్రిడ్జి వద్ద కారులో వెనుక సీటులో తరలిస్తున్న 132 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. దీని విలువ 66 లక్షల 20000 ఉండును. గంజాయి చింతూరు నుంచి మహారాష్ట్రలోని నాందేడ్ కు తరలిస్తున్న పల్లెపు పరుశురాములు అనే సిద్దిపేట జిల్లాకు చెందిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది అని అశ్వాపురం ఇన్స్పెక్టర్ తెలిపినారు.

# పట్టణాల్లోని పేదలకూ ఇందిరమ్మ ఇండ్లు పొంగులేటి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6**

తెలంగాణ పేద వారి సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణాల్లోని పేదలకూ ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లపై సంబంధిత అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. 'హైదరాబాదులో 16 మురికివాడలను గుర్తించాం. వారున్న చోటే %+%o3 పద్ధతిలో ఇండ్ల నిర్మాణం. వరంగల్, నిజామాబాద్, ఎం బి ఎన్ ఆర్ నల్గొండ, కరీంనగర్ పట్టణాలలో ఇదే విధానం అమలు చేస్తాం' అని స్పష్టం చేశారు.

# ఎంపిపిఎస్ సర్వారం బడి బాట కార్యక్రమం



**నివాస్ న్యూస్ సుజాత నగర్**

ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టినా బడిబాట కార్యక్రమం ఎంపిపిఎస్ సర్వారం పాఠశాలలో నిర్వహించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, వర్క్‌బుక్స్,యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనంతో అందిస్తున్న వివరాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమములో పంచాయితీ కార్యదర్శి సతీష్, పాఠశాల హెడ్ మాస్టర్,. రామకోటమ్మ,పాఠశాల ఉపాధ్యాయులు,మంగీలాల్, బిక్కు ,ఆప్ స్కూల్ చైర్మన్ అరుణ,అంగన్‌వాడీ టీచర్ రుక్మిణి,డ్వాక్రా మహిళలు కోటమ్మ,హరిత లక్ష్మి,సరోజ, భుల్లి,బాజు,గ్రామస్థులు లాలు,యాంకా తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ మున్సిపాలిటీకి వెయ్యికి పైగా కొత్త రేషన్ కార్డులు



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం 16 వార్డులు, 24 బూత్ లకు 300 ఇండ్లు, 300 యువవికాసం యూనిట్లు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి దే .మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులు, 24 పోలింగ్ బూత్ లకు గాను గతంలో ఎన్నడూ లేని విధంగా కొత్తగా వెయ్యికి పైగా రేషన్ కార్డులు, 300 ఇందిరమ్మ ఇండ్లు, 300 రాజీవ్ యువ వికాసం యూనిట్లను మంజూరు చేయించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి అదేవిధంగా మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కి దక్కుతుందని కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాలతో కాంగ్రెస్ కార్యాలయంలో టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నూతన రేషన్ కార్డులపై ఈనెలలో ఒకేసారి మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యం అందజేస్తున్నామని అన్నారు. గతంలో మున్సిపాలిటీలోనే కాకుండా నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ మంజూరు కాలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హయాంలో కేవలం మక్తల్ మున్సిపాలిటీ లోనే 300 ఇందిరమ్మ ఇండ్లు, నియోజకవర్గ స్థాయిలో దాదాపు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. నిరుద్యోగ యువతకు మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో 300 రాజీవ్ యువ వికాసం యూనిట్లను అందిస్తున్నామని అన్నారు. గతంలో పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులను గాలిలో దీపంలా చూయించారన, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని పేదలకు అందిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ పేదల ప్రభుత్వమని, వారి అభివృద్ధి కోసం పాటుపడుతుందని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

# నేటి నుంచి ఏపీలో మెగా డీఎస్సీ పరీక్షలు




**అమరావతి నివాస్ న్యూస్ జూన్ 6**

ఏపీలో శుక్రవారం నుంచి మెగా డీఎస్సీ ఆన్లైన్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి. ఈ నెల 30 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. మొత్తం 12 కేంద్రాల్లో ఉదయం 9.30 నుంచి 12 వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు.ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించరు.హాల్ టికెట్ మీద ఫోటో లేకపోతే 2 ఫోటోలు,ఆధార్, పాన్, ఓటర్ ఐడీ గుర్తింపు కార్డు తీసుకెళ్లాలి.

# లిక్కర్ స్కామ్ కేసుతో సంబంధం లేదుచెవిరెడ్డి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 6**

లిక్కర్ స్కామ్ కేసులో తనపై ఆరోపణలు రావడంతో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి స్పందించారు. 'ఈ స్కామ్తో నాకు సంబంధం లేదు. మాది లిక్కర్ బాధిత కుటుంబం. లిక్కర్ అంటేనే భయపడే నేను ఆ డబ్బులు తీసుకుంటానా? గన్మెన్తో బలవంతంగా వాంగ్మూలం తీసుకున్నారు. చిన్నోళ్లను ఇబ్బంది పెట్టొద్దు. దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి' అని ప్రభుత్వాన్ని సవాల్ చేశారు.

# బక్రీద్ పండగ సందర్భంగా ఆవు దూడలు వంటలు వధిస్తే చట్ట ప్రకారంగా చర్యలు తప్పవు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 6**

బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, దూడలు, ఒంటెలను వధిస్తే.. జంతు సంరక్షణ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ దామోదర్‌నాయుడు హెచ్చరించారు. జంతు సంరక్షణ, గోవధ నిషేధ చట్టాల ప్రకారం రాష్ట్రంలో ఈ జంతువుల వధపై నిషేధం ఉందని గురువారం ఓ ప్రకటనలో ఆయన తెలిపారు. ఈ చట్టాలను గౌరవించి, వీటిని వధించరాదని కోరారు. క్షేత్రస్థాయిలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని, జంతు వధను నివారించాలని పశుసందర్ధక శాఖ సిబ్బందిని ఆయన ఆదేశించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం త్వరలో ఎన్నికలు, కొత్త మున్సిపాలిటీలపై ఉత్కంఠ

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6**



తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు ప్రభుత్వం ఈ నెల చివరి వారం లేదా జులై తొలి వారంలో ఎన్నికలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ మేరకు తెలంగాణ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

పదవీకాలం ఎప్పుడు ముగిసిందంటే...?

గ్రామ పంచాయతీల్లో సర్పంచ్లు, వార్డు మెంబర్ల పదవీకాలం 2024 జనవరి 31న ముగిసింది. జిల్లా, మండల పరిషత్తులంటే ఎంపీటీసీల పదవీకాలం జులై 3వ తేదీన, జెడ్పీటీసీల పదవీకాలం జులై 3వ తేదీన ముగిసింది. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విషయానికి వస్తే చాలా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పదవీకాలం జనవరి 26, 2025న ముగిసింది. కొన్నింటికి 2021లో ఎన్నికలు జరిగాయి. వాటి పదవీకాలం ఇంకా ఉంది. ఈ పదవీకాలం ముగిసిన స్థానిక సంస్థల్లో ప్రత్యేక అధికారుల ద్వారా పాలన సాగుతోంది. గ్రేటర్ హైదరాబాద్, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లతో పాటు కొన్ని మున్సిపాలిటీలకు 2021లో ఎన్నికలు జరిగాయి. వీటి పదవీకాలం 2026లో ముగియనుంది.

స్థానిక సంస్థల సంఖ్య తెలుసా...?

తెలంగాణలో 12,991 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కొత్తగా 223 పంచాయతీలను ఏర్పాటు చేశారు. అంతకు ముందు 12,769 పంచాయతీలు ఉండేవి. జిల్లాకో జిల్లా పరిషత్తు ఉంటుంది కాబట్టి, తెలంగాణలోని 33 జిల్లాలకు గాను 33 జిల్లా పరిషత్తులు ఉంటాయి. వీటి పాలనా ప్రతినిధులుగా 33 మంది జెడ్పీటీసీలు ఉన్నారు. తెలంగాణలో 620 మండలాలు ఉన్నాయి. వీటికి మండల పరిషత్తు ఉంటుంది. వీటికి పాలనా ప్రతినిధులుగా 620 ఎంపీటీసీలు ఉన్నారు. తెలంగాణలో కొత్తగా 12 మున్సిపాలిటీలను ఏర్పాటు చేశారు. వీటికి కలుపుకుంటే 153కు పెరుగుతుంది. ప్రస్తుతం 131 మున్సిపాలిటీలు ఉన్నాయి.

వేగంగా కొత్త మున్సిపాలిటీలు, కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు ప్రక్రియ

తెలంగాణలో కొత్తగా ఏర్పడిన/ప్రతిపాదించబడిన మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీల వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి. ఈ వివరాలు ఇటీవల వచ్చిన వార్తలు మరియు ప్రభుత్వ ప్రకటనల ఆధారంగా ఉన్నాయి, కొన్నింటికి సంబంధించిన తుది నోటిఫికేషన్లు ఇంకా వెలువడాల్సి ఉండవచ్చు.

కొత్త మున్సిపల్ కార్పొరేషన్లు ఇవే

తెలంగాణలో ప్రస్తుతం 13 కార్పొరేషన్లు ఉండగా, కొత్తగా మూడు మున్సిపాలిటీలను కార్పొరేషన్ హోదాకు అప్గ్రేడ్ చేశారు. మహబూబ్నగర్ మున్సిపాలిటీని కార్పొరేషన్గా, మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్గా, కొత్తగూడెం మున్సిపాలిటీని కార్పొరేషన్గా అప్గ్రేడ్ చేయడం జరిగింది. కొత్తగూడెం కార్పొరేషన్గా పాల్వంచ మున్సిపాలిటీ, సుజాత్ నగర్ మండలంలోని కొన్ని పంచాయతీలను విలీనం చేసే ప్రక్రియ కొనసాగుతోంది. కొత్తగూడెం కార్పొరేషన్ ప్రక్రియ దాదాపు పూర్తయినట్లేనని అధికారులు చెబుతున్నారు. ఇక మంచిర్యాల, మహబూబ్నగర్ కార్పొరేషన్ల ఏర్పాటు పనులు వేగంగా సాగుతున్నాయి.

కొత్త మున్సిపాలిటీలు ఇవే..

- ఖమ్మం జిల్లా – కల్లూరు
- కామారెడ్డి జిల్లా – బిచ్కుంద
- మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా – ఆలియాబాద్
- మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా – మూడు చింతలపల్లి
- మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా – ఎల్లంపేట
- రంగారెడ్డి జిల్లా – మొయినాబాద్
- రంగారెడ్డి జిల్లా – చేవెళ్ల
- మహబూబాబాద్ జిల్లా – కేసముద్రం
- సంగారెడ్డి జిల్లా – కోహిర్
- సంగారెడ్డి జిల్లా – గడ్డపోతారం
- సంగారెడ్డి జిల్లా – గుమ్మడిదల
- సంగారెడ్డి జిల్లా – ఇస్నాపూర్
- మహబూబ్నగర్ జిల్లా – దేవరకద్ర
- ఖమ్మం జిల్లా – ఏదులాపురం
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా – అశ్వరావుపేట
- జనగామ జిల్లా – స్టేషన్ ఘన్పూర్
- నారాయణపేట జిల్లా – మద్దూర్
- ములుగు జిల్లా – ములుగు

అయితే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి కొత్త మున్సిపాలిటీలకు, కార్పొరేషన్లకు కూడా ఎన్నికలు జరుపుతారా లేదా అన్నది మాత్రం చూడాలి. ఇప్పటికైతే వీటి ఏర్పాటుపై అధికారులు తీవ్రంగా కసరత్తు నిర్వహిస్తున్నారు.

# పాత్రికేయులపై కేసులు పెట్టడం బెదిరింపు చర్యలకు పాల్పడడం సరికాదు: తెలంగాణ కాంగ్రెస్ ఎస్టీ సెల్ కోఆర్డినేటర్.తెల్లం నరేష్.

**నివాస్ న్యూస్ భద్రాచలం**



పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ.సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం భద్రాచలం ఆలయంలో గత కొంతకాలంగా జరుగుతున్న వివిధ అంశాలపై మీడియాలో ప్రచురించిన మీడియా మిత్రులపై ఆలయ అధికారులు కేసులు పెట్టడం సరికాదని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ తెల్లం నరేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు.... భద్రాచలం రామాలయంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయనే నేపథ్యంలో కొంతమంది మీడియా ప్రతినిధులు వార్తలు ప్రచురించితే ఆలయ అధికారులు కక్షగట్టి కేసులు పెట్టడం సరికాదని.... తప్పు జరిగిందంటే దానిని సరిదిద్దుకొని మరోసారి ఆ తప్పు జరగకుండా చూసుకోవాలని కేసులు పెట్టడం వల్ల మీడియా నోరు నొక్కలేరని ఆయన మండిపడ్డారు.. శ్రీ సీతారామచంద్రరస్వామి వారి కళ్యాణ పరిస్థితులలో తలంబ్రాల కొనుగోలు,పంపిణీ విషయంలో కొన్ని పొరపాట్లు జరిగాయని మీడియాలో వస్తే దానిపై కక్షగట్టి మత రాజకీయాలకువాడుకోవడం మంచి పద్ధతి కాదని.... కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్శనానికి వస్తే ఒక రకమైనటువంటి పద్ధతులు పాటిస్తున్నారని,అదే మతతత్వం బిజెపి నాయకులు వస్తే అ క్కున చేర్చుకొనే విధంగా తమ విధులు నిర్వహిస్తున్నారని ఆయన మండిపడ్డారు....తక్షణమే కుల,మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రయత్నిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని మరోసారి ఇటువంటి సంఘటనలు జరగకుండా విద్వేషాలను రెచ్చగొట్టకుండా తగువిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతమ్ సూచించారు.





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: జూన్, 06 నివాస్ న్యూస్ ప్రతినిధి:- భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మూడుచింతలపల్లి మండలం జగన్ గూడ గ్రామంలో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన వారి దరఖాస్తులను కలెక్టరు నేరుగా పరిశీలించి వివరంగా వారికి సమాధానాలు ఇచ్చారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. సదస్సు నిర్వహణ కోసంచేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. రైతులు అందించిన దరఖాస్తులను, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ధరణిలో పెండింగ్ ఉన్నవా, లేవా అని ముందుగా అడిగి తెలుసుకుని, ధరణిలో పెండింగ్ లో ఉంటే ధరణి లో ఉన్న నంబరు ఆ ధరఖాస్తు పై వేసి ఆన్ లైన్ లోనే వాటిని పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం నర్సంపల్లిలో నిర్వహిస్తున్నరెవెన్యూ సదస్సును కూడా పరిశీలించి కలెక్టరు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ సదస్సులో కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహాలు ఎంఆర్ఓ నర్సింహారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## సీఏలో గోల్డ్ మెడల్ బెంగళూరు తొక్కిసలాటలో మృతి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6**

బెంగళూరు తొక్కిసలాటలో చెల్లాచెదురైన కొత్త దంపతుల జీవితం ఏడాదిన్నర క్రితం పెళ్లి చేసుకున్న ఉత్తర కన్నడ జిల్లాకు చెందిన అక్షత, అక్షయ్ సి ఏ (చార్టెర్డ్ అకౌంటెన్సీ) పరీక్షల్లో గోల్డ్ మెడల్ సాధించిన అక్షత కోహ్లికి వీరాభిమానులైన వీరు ఆర్సీబీ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ చూసి హాఫ్ డే సెలవు పెట్టి చిన్నస్వామి స్టేడియానికి వెళ్లిన అక్షత అక్కడ తొక్కిసలాటలో అక్షత చనిపోవడంతో విషాదంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులు.

## హై కోర్టును ఆశ్రయించిన కర్ణాటక క్రికెట్ అసోసియేషన్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6**

బెంగుళూరు తొక్కిసలాటలో 11 మంది మృతి చెందిన ఘటనకు బాధ్యులుగా కె ఎస్ సి ఏపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు తమపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేసిన కర్ణాటక క్రికెట్ అసోసియేషన్.

## ఆగస్టు 3న నీట్ పీజీ పరీక్ష

**సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నీట్ పీజీ 2025 పరీక్ష ఆగస్టు 3కి వాయిదా పడింది**




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6**

నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ పరీక్షలను (నీట్ పీజీ) జూన్ 15 నుండి ఆగస్టు 3 వరకు వాయిదా వేయడానికి సుప్రీంకోర్టు శుక్రవారం నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్‌బీఈ)కి అనుమతి ఇచ్చింది.

## వడ్డీ రేట్లను మరోసారి తగ్గించిన ఆర్‌బీఐ




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6**

ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశంలో వడ్డీ రేట్లను తగ్గించాలని నిర్ణయించినట్టు ప్రకటించిన ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా గతంలో 25 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ రేట్లు తగ్గించగా, ఈ సారి 50 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ దీంతో గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై వడ్డీరేట్లు తగ్గుతాయని తెలిపిన ఆర్‌బీఐ.

## ములుగు జిల్లాలో ఫామ్ ఆయిల్ కర్మాగారానికి ఆమోదం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు



**ములుగు నివాస్ న్యూస్ జూన్ 6**

ములుగు జిల్లాలో ఫామ్ ఆయిల్ కర్మాగారానికి ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ప్రత్యేక చొరవ చూపిన మంత్రి సీతక్క కి కృతజ్ఞతలు తెలియజేసిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ వెనుకబడిన ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించడానికి క్షణం తీరిక లేని జీవితాన్ని గడుపుతున్న సీతక్క ఓర్పుకి నా ప్రత్యేక ధన్యవాదాలు. ములుగు జిల్లా ఇంచర్లలో 12 ఎకరాల విస్తీర్ణంలో ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం ములుగు జిల్లాలో నిరుపేద యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం పారిశ్రామిక రంగ అభివృద్ధికి బాటలు వేస్తున్న సీతక్క నిజమైన అభివృద్ధి సీతక్క వల్లనే సాధ్యం.. ములుగు జిల్లా అభివృద్ధియే సీతక్క జీవిత ఆశయం శుక్రవారం అనగా ఈరోజున ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ములుగు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి వెనుకబడిన ములుగు జిల్లాలో 12 ఎకరాల విస్తీర్ణంలో ఫామ్ ఆయిల్ కర్మాగారాన్నీ మంజూరు చేస్తూ నిన్న మంత్రి వర్గ సమావేశంలో మంత్రి సీతక్క చొరవతో నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి సీతక్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన సంవత్సరంన్నర కాలంలోనే ములుగు జిల్లా అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయించిన ఘనత మంత్రి సీతక్క ది అని అన్నారు. సీతక్క ములుగు జిల్లాలో ప్రత్యేక మల్లంపల్లి మండలం, ఏటూరునాగారం ప్రత్యేక డివిజన్, అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం వందల కోట్ల నిధులు విడుదల, ములుగు జిల్లా కేంద్రంలో అధునాతన బస్టాండ్, ఏటూరునాగారం డివిజన్ కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేపిస్తూ ములుగు జిల్లా అభివృద్ధికి ప్రత్యేక బాటలు వేసింది సీతక్కని ,అన్నారు. అలాగే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేని యువత కోసం హైదరాబాద్ కంపెనీలతో ఉద్యోగ మేళా పెట్టించి యువత ఉపాధి అవకాశాలు పెంపొందించింది. అలాగే నేడు మంత్రి వర్గ సమావేశంలో ములుగు జిల్లాకు 12 ఎకరాల్లో ఫామ్ ఆయిల్ కర్మాగారాన్నీ మంజూరు చేసినందుకు, దాని వల్ల వెనుకబడిన ములుగు జిల్లాలో నిరుపేద యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని, అందుకే పారిశ్రామికంగా ములుగు జిల్లాను అభివృద్ధి చేయాలనే కాంక్షతో సీతక్క, ఒక అడుగు ముందుకు వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో పాటుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.


## వివాహ బంధంలోకి అడుగుపెట్టిన హీరో అఖిల్ అఖినేని



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6**

నేడు తెల్లవారుజామున 3 గంటలకు ప్రేయసి జైనబ్‌ను వివాహం చేసుకున్న అఖిల్ జూబ్లీహిల్స్‌లో నాగార్జున అక్కినేని ఇంట్లో జరిగిన పెళ్లి వేడుక జూన్ 8 ఆదివారం అన్నపూర్ణ స్టూడియోలో రిసెప్షన్

## ఈ నెలలోనే రైతుల ఖాతాల్లోకి రూ. 2 వేలు!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6**

కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద ఏటా 3 విడతల్లో రూ.6000 రైతుల ఖాతాల్లో జమ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు 19 విడతల్లో అకౌంట్లో డబ్బులు జమ చేయగా.. ఇప్పుడు 20వ విడత డబ్బులను ఈ నెలలోనే జమ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాదికి సంబంధించి తొలి విడత రూ.2 వేలను ఫిబ్రవరిలో జమ చేయగా.. రెండో విడత నగదును ఈ నెల మూడోవారంలో జమ చేయనున్నట్లు సమాచారం.కిసాన్ నిధి అందాలంటే అర్హులైన రైతులు ఈ-కేవైసీ చేసుకోవాలి.

## ఘట్‌కేసర్ మున్సిపాలిటీ అవుషాపూర్‌లో భూ భారతి రెవెన్యూ సదస్సు





మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ జూన్, 6 నివాస్ న్యూస్ ప్రతినిధి:- ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని అవుషాపూర్‌లో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సు విజయవంతమైంది. ఈ సదస్సులో ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రజిని , మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేష్ , ఉపాధ్యక్షుడు నాగరాజు , నాయకులు వేమన రెడ్డి , వెంకట్ రెడ్డి , జంగయ్య , సందీప్ రెడ్డి , చిన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ అధికారులు, స్థానిక రైతులు, ఇతర ముఖ్య నాయకులు కూడా ఈ సదస్సులో భాగస్వాములయ్యారు. భూమికి సంబంధించిన వివిధ అంశాలపై ఈ సదస్సులో చర్చ జరిగింది.

## స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ అమలు పరుస్తుందా




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6**

భారతదేశంలో మెజార్టీలుగా ఉన్న బీసీలకు.. 78 సంవత్సరాల స్వతంత్ర భారతంలో జనగణనతో పాటు కులగణన చేస్తామన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని చూసి ఎన్నో ఏండ్ల కల నెరవేరుతోందని ఆనందపడాలో? తెలంగాణ రాష్ట్రంలో వడ్డించిన విస్తరిలా ముందున్న 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు గ్రహణం పడుతుందని ఆందోళన చెందాలో? అర్థం కావడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలతో వారిలో ఒక పక్క ఆనందం.. మరో పక్క ఆందోళన ఉంది. తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన రెండు బిల్లులకు తెలంగాణ శాసనసభ ఆమోదం లభించింది. ఈ బిల్లు ద్వారా విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 % రిజర్వేషన్ కల్పించేందుకు అవకాశం ఉంటుంది. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే బిల్లును సైతం అసెంబ్లీ ఆమోదం తెలిపి పార్లమెంట్‌కు పంపింది.

కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో

తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాబోతున్నాయని గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల స్థాయి బీసీ నాయకులు ఆశల పల్లకిలో ఊగుతున్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఎన్నో ఏండ్లుగా బీసీలు డిమాండ్ చేస్తున్నందుకుగానూ జన గణనలో కులగణన చేస్తామని ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం చేసిన ఈ ప్రకటన వల్ల ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలవుతాయా? జనగణనలో కులగణన పూర్తయ్యే వరకు బీసీలు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఆగాల్సిందేనా? అనేది అర్థం కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం జనగణనలో కుల గణన పూర్తయ్యే రాష్ట్రం పంపిన ఆ బిల్లును ఆమోదించకపోతే 42 శాతం బీసీ రిజర్వేషన్లకు గ్రహణం పతుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్నలుగా ముందున్నాయి.

రిజర్వేషన్ తగ్గించడంతో

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పంచాయతీ రాజ్ చట్టం 1994 ప్రకారం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. కానీ 2019లో ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థలలో ఇచ్చే రిజర్వేషన్లను 16 శాతం నుండి 27.21 శాతానికి పెంచింది. అ సమయంలోనే హైకోర్టు వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు పెట్టాలని ఆదేశించడంతో అప్పటి ప్రభుత్వం ఆఘమేఘాల మీద ఆర్డినెన్స్ జారీ చేసి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదనే సాకుతో బీసీల రిజర్వేషన్లు 34 శాతం నుంచి 22 శాతానికి తగ్గించి ఎన్నికలు జరిపింది. దీంతో బీసీలు మూడు నాలుగు జడ్పీ చైర్మన్, ఐదు ఆరు మునిసిపాలిటీ చైర్మన్ రిజర్వ్ స్థానాలు, పదుల సంఖ్యలో జడ్పీటీసీ, ఎంపీపీ రిజర్వ్ స్థానాలు, వందల సంఖ్యలో ఎంపీటీసీ, సర్పంచ్, కౌన్సిలర్ రిజర్వ్ స్థానాలు, వేల సంఖ్యలో వార్డ్ మెంబర్ రిజర్వ్ స్థానాలు కోల్పోయారు.

2018 చట్ట ప్రకారం ఎన్నికలు జరిపితే

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్ట ప్రకారం కుల గణన పూర్తిచేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఖరారు చేస్తూ బిల్లులు ఆమోదించి కేంద్రానికి పంపింది. పార్లమెంటు ఈ బిల్లులను ఆమోదించి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చినట్లయితే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేవి. కానీ కులగణన డిమాండ్ దేశవ్యాప్తంగా ఎక్కువ అవుతుండటంతో జనగణనలో కులగణన చేపడతామని కేంద్రం ప్రకటించడంతో తెలంగాణ రాష్ట్ర శాసనసభ పంపిన బిల్లును అంగీకరించడం దాదాపు అసాధ్యమేనని అంటున్నారు విశ్లేషకులు.. కేంద్రం ఆ బిల్లులను ఆమోదించకపోవడం అదే సమయంలో స్థానిక సంస్థల కాలం పూర్తయి చాలాకాలం కావస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రయత్నాలు ప్రారంభించింది. అయితే ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు ప్రస్తుత చట్టం ప్రకారం పెట్టాలా? లేదా కొత్త చట్టాన్ని తీసుకురావాలా? అనే సంశయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుత పంచాయతీ రాజ్ 2018 చట్టం ప్రకారం బీసీలకు 22 శాతం రిజర్వేషన్‌తో ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు ఆయా పదవులు నష్టపోవాల్సి వస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్లాల్సిందే

అందుకే కులగణన చేసిన ఘనత గల రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో ప్రస్తుత పద్ధతి ప్రకారం ఎన్నికలకు వెళ్లరాదు. శాసనసభ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించి పార్లమెంటుకు పంపింది కాబట్టి 42% బీసీ రిజర్వేషన్లతో కూడిన ఆర్డినెన్స్ జారీచేసి ఎన్నికలు నిర్వహిస్తే అటు బీసీలకు ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రయోజనం చేకూరుతుంది. ఎవరైనా కోర్టుకు వెళ్లినా రాజ్యాంగబద్ధంగా ప్రక్రియ నిర్వహించారు కాబట్టి కోర్టులు 42 శాతం రిజర్వేషన్లను ఆవెూదించవచ్చు. ఒకవేళ ఆమోదించకపోయినా అది ప్రజల ముందు ప్రశ్నగా నిలుస్తుంది. బీసీల 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకపోవడానికి కారకులు ఎవరో ప్రజలే నిర్ణయించుకుంటారు. ప్రజా క్షేత్రంలో వారికి తగిన గుణపాఠం నేర్పుతారు. ఏదేమైనా చాలా కాలంగా ఉన్న జనగణనలో కులగణన డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం అంగీకరించినప్పటికీ క్రెడిట్ అంతా తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది. ప్రస్తుతం 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తే ఆ క్రెడిట్ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది. ఒకవేళ 42% బీసీ రిజర్వేషన్లు అమలు కాకుంటే చిత్తశుద్ధి గల రాజకీయ పార్టీలు బీసీలకు 42 శాతం స్థానాలు కేటాయించాలి. లేదంటే బీసీ సమాజం ముందు ఆయా పార్టీలు దోషులుగా నిలబడాల్సి వస్తుంది.

## ఔషాపూర్‌లో ఘనంగా నాభిశిల బొడ్రాయి మహోత్సవం





మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ జూన్, 06 నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్ నియోజకవర్గం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఔషాపూర్ గ్రామంలో శుక్రవారం రోజు నాభిశిల బొడ్రాయి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ మహోత్సవంలో మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షులు మహేష్ గౌడ్ , ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మాజీ ఛైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ , పోచారం మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తో పాటు ప్రభాకర్ రెడ్డి, వామన్ రెడ్డి, మాధవ రెడ్డి, సల్మాన్, శంకర్ గౌడ్ తదితర ప్రముఖులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వేడుకలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.

## సాక్షి రిపోర్టర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సూర్య భాయ్



**ములుగు నివాస్ న్యూస్ జూన్ 6**

సాక్షి రిపోర్టర్ ముప్పడి లక్ష్మీ మరణించిన విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తదనంతరం మంత్రి సీతక్క తనయుడు కుంజ సూర్య ములుగు జిల్లా మాధవరావు పల్లి ముప్పిడి లక్ష్మి స్వగృహాన్ని సందర్శించి వారి పార్టీ ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం రిపోర్టర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి గొప్ప మనసు చాటుకున్నాడు. అలాగే సాక్షి రిపోర్టర్ మరణంతో తలడిలుతున్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవీందర్, కాంగ్రెస్ కార్యకర్తలు, సూర్య భాయ్ సేవాదళం, మంత్రి సీతక్క అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## 19 న మంత్రివర్గ సమావేశం

MOST IMMEDIATE
CABINET MEETING

GOVERNMENT OF ANDHRA PRADESH
GENERAL ADMINISTRATION (CABINET.I) DEPARTMENT

U.O.Note No.2854711/Cabinet.I/2025-1 Dated:06.06.2025

Sub:- G.A. (Cabinet-I) Department - Meeting of the Council of Ministers to be held on Thursday, 19th June, 2025 at 11.00 AM in the Cabinet Meeting Hall, 1st floor of Building No.1, A.P. Secretariat, Velagapudi - Intimation - Reg.

Ref:-1.UO Note No.2599803/Cabinet.I/2024, G.A. (Cabinet.I) Dept., Dt:27.10.2024.
2.Cir. Memo No.2635493/Cabinet.I/2024-3, G.A. (Cabinet.I) Dept., Dt:30.11.2024.

****

The Special Chief Secretaries/ Principal Secretaries/ Secretaries to Government of all Departments of Secretariat are informed that the next meeting of the Council of Ministers will be held on Thursday, 19th June, 2025 at 11.00 AM in the Cabinet Meeting Hall, 1st floor of Building No.1, A.P. Secretariat, Velagapudi.

2. They are requested to send the proposals (3 signed copies of each) in the prescribed format, as detailed in the Cabinet Hand Book duly following the instructions issued in the reference 1st cited to the General Administration (Cabinet.I) Department scrupulously by 04.00 P.M. on 17.06.2025. They are also requested to furnish soft copy of the Cabinet Memorandum in Word/ PDF formats and also to furnish soft copies of Power Point Presentations (PPTs) duly limit PPT to *maximum 4 slides* only. The Secretary concerned shall handover the draft resolution in O/o the Chief Secretary and Press Note (two copies) to the Deputy Director, I&PR available in the waiting hall, immediately after the discussion is completed on the subject.

3. The Special Chief Secretaries/ Principal Secretaries/ Secretaries to Government of all Departments of Secretariat are requested to send the proposals within the above stipulated time duly following the A.P. Government Business Rules and Secretariat instructions scrupulously.

K.VIJAYANAND
CHIEF SECRETARY TO GOVERNMENT

To
All the Ministers.
The Secretary to Governor, Raj Bhavan, Vijayawada.
The Spl. Chief Secretary/Prl. Secretary/ Secretaries to Chief Minister.
The Spl. Chief Secretaries/Prl. Secretaries/ Secretaries to Government.
The Principal Secretary to Government, Finance Department, A.P. Secretariat.
The Secretary to Government, Law Department, A.P. Secretariat.
The Secretary to State Legislature, Legislature Secretariat, Velagapudi.
All the Departments of Secretariat.
The Director General of Police, Andhra Pradesh, Vijayawada.
The Additional Director General of Police (Intelligence), AP., Vijayawada.
The Commissioner of Information & Public Relations, Vijayawada.
The Inspector General of Police, Guntur Range, Guntur.
The Director of Protocol, Government of AP., Vijayawada.
The SIO, NIC, AP, Vijayawada.
The Deputy Director, Translation Cell, AP Secretariat, Velagapudi.
The Chief Security Officer, AP Secretariat, Velagapudi.
Sri G.P.Srinivas Kumar, Project Manager, ITE&C Department.
Copy to:
PS to CM/PS to CS/PS to Prl. Secretary to Govt. (Poll.)
SF/SC.

// FORWARDED BY ORDER //

SECTION OFFICER (SC)

**అమరావతి నివాస్ న్యూస్ జూన్ 6**

ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం ఈ నెల 19 న ఉదయం 11.00 గం.లకు వెలగపూడి సచివాలయంలోని 1వ బ్లాక్ లో జరుగుతుంది.

## ఆర్డీటీ సేవలు ఆగవ మంత్రి నారా లోకేష్ హామీ




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 6**

పేదల పాలిట వరమైన ఆర్డీటీ సేవలు ఆగవని మంత్రి లోకేష్ అభయం. మంత్రి లోకేష్ ప్రయత్నాలు త్వరలో ఫలించే అవకాశం..ఆర్డీటీ సేవలు యధావిధగా కొనసాగే అవకాశం.. కేంద్రంతో నిరంతర సంప్రదింపులు జరుపుతున్నాం.. కేంద్రం, సంబంధిత సంస్థలు, అధికారులతో సంప్రదింపులు : మంత్రి నారా లోకేష్.

## కాల్వలు, డ్రెయిన్ల నిర్వహణ పనులు నాణ్యతతో చేపట్టాలి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

భీమవరం : జిల్లాలోని కాల్వలు, డ్రెయిన్ల నిర్వహణా పనులను అత్యంత నాణ్యతతో చేపట్టాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆమె జిల్లాకు మంజూరైన ఇరిగేషన్, ఒఅండ్ఎం పనుల నిర్వహణపై జలవనరుల శాఖాధికారులతో సమీక్షించారు. జిల్లాలోని డ్రెయిన్లు, కాల్వల్లో తూడు తొలగింపు, పూడికతీత పనులకు, గట్లను పటిష్టపర్చేందుకు కాలువలకు సంబంధించి రూ.13.66 కోట్లు, డ్రెయిన్లకు సంబంధించి రూ.12 కోట్లు మంజూరయ్యాయన్నారు. సాగు, తాగునీటికి ఇబ్బంది లేనివిధంగా పనులను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. భీమవరంలోని ప్రధాన కాలువలో పేరుకుపోతున్న చెత్తను కనీసం 15 రోజులు ఒకసారి తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఉప్పుటేరు డ్రెడ్జింగ్ పనులకు రూ.6 కోట్లు, రూ.3 కోట్లు రెండు ప్యాకేజీల కింద మొత్తం రూ.9 కోట్లు మంజూరయ్యాయని, టెండర్లు పిలిచామని తెలిపారు.

## మొదటి రోజు అనగా శుక్రవారం మంగళవాయిద్యాలు, వేదపారాయణం, గణపతి పూజ, జలాధివాసం, ధ్వజారోహనం






**వరంగల్ నివాసి న్యూస్ ప్రతినిధి**

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం బొడ్డు చింతల పెల్లి గ్రామంలో వేద పండితుల మధ్య హెూమాలు మరియు విగ్రహాలు ఊరి వాడ వీధుల్లో ఊరేగింపు మరియు అలాగే విగ్రహాలకు పూజలు చేయడం జరిగింది ఊరేగింపు కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొనడం జరిగిందిఉత్సవాలు మరో రెండు రోజులు జరగనున్నాయని ఆలయ కమిటీ తెలపడం జరిగింది

## 4.58కోట్లు కాజేసిన ఐసిఐసి ఐ మేనేజర్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6**

రాజస్థాన్ కోటాలో ఐ.సి.ఐ.సి ఐ.రిలేషన్షిప్ మేనేజర్ సాక్షి గుప్తా 41 కస్టమర్లకు చెందిన ఫిక్స్డ్ డిపాజిట్ అకౌట్ల నుంచి రూ.4.58 కోట్లను కాజేసింది. కస్టమర్లు ఇచ్చిన ఫోన్ నంబర్లను మార్చి తన కుటుంబసభ్యుల నంబర్లను అప్డేట్ చేసింది. దీంతో ట్రాన్సాక్షన్ల ఓటీపీలు, మెసేజులు కస్టమర్లకు చేరలేదు. ఆ డబ్బును స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేసి, నష్టపోవడంతో తిరిగి డిపాజిట్ చేయలేకపోయింది. కాగా విషయం తెలిసిన పోలీసులు ఆమెను అరెస్టు చేశారు.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6**

ఇకపై ప్రతి నెలా రెండుసార్లు కేబినెట్ సమావేశాలు 15 రోజులకు ఒకసారి మంత్రివర్గ సమావేశాలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం విధానపరమైన నిర్ణయాల విషయంలో ఆలస్యం లేకుండా ఉండేందుకే ఈ నిర్ణయం ప్రతి నెలలో మొదటి, మూడవ శనివారం రోజున మంత్రివర్గ సమావేశం నిర్వహించే యోచనలో సీఎం రేవంత్ రెడ్డి.

## "సంకల్పం సాకారమైన 11 ఏళ్ల మోదీ పాలన..!

## దేశాన్ని మార్చిన ప్రజా నాయకుడు..!"







**ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి నివాస్ న్యూస్ జూన్ 6:**

"మధ్యతరగతి కుటుంబం నుంచి దేశ నాయకత్వం వరకు ప్రయాణం చేసి, ప్రపంచం మొత్తం గుర్తించే నాయకుడిగా మోదీ ఎదగడం భారత ప్రజల ఆశీర్వాదం, ఆయన సంకల్పం ఫలితమే" అని సుప్రీంకోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు పిట్టా శ్రీనివాసరెడ్డి ప్రశంసించారు.

11 ఏళ్ల మోదీ పాలన ఫలితాలు:

ఆధ్యాత్మిక పునరుజ్జీవం:

500 ఏళ్ల తరువాత అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తి చేయడం, పురాతన దేవాలయాల పునరుద్ధరణకు వేల కోట్ల నిధుల మంజూరు మోదీ నిబద్ధతకు నిదర్శనం.

370 అధికరణ రద్దు:

జమ్మూ కాశ్మీర్‌లో decades పాటు కొనసాగిన ప్రత్యేక హెూదాకు ముగింపు పలికి దేశ భూభాగాన్ని ఒక్కటిగా చేసిన ఘనత.

మహిళలకు 33% రిజర్వేషన్:

నిర్ణయాత్మకంగా మహిళల హక్కుల కోసం పార్లమెంటులో బిల్లు ఆమోదింపజేసి కీలక మెట్టు ఎక్కించారు.

ఆధునీకరణకు పెద్దపీట:

వందలాది రైల్వే స్టేషన్లను విమానాశ్రయ స్థాయిలో మోడరన్ చేసి ప్రజలకు అత్యుత్తమ సౌకర్యాలు అందించడంలో మోదీ పాలన విశేషంగా కృషిచేసింది.

వందే భారత్ – నూతన భారత్:

దేశవ్యాప్తంగా వందే భారత్ వేగ రైళ్లు ప్రారంభించడంతో రవాణా రంగం వేగం పెరిగింది.

నేషనల్ హైవేల విస్తరణ:

లక్షల కోట్ల రూపాయలతో రహదారి నిర్మాణం చేపట్టి ప్రాంతాల మధ్య అభివృద్ధికి దారితీశారు.

ప్రపంచ వ్యాప్తంగా భారత్ ప్రతిష్ఠ:

G20 సదస్సు విజయవంతం:

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సుతో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదిగింది.

కరోనా వ్యాక్సిన్ డిప్లమసీ:

కోవిడ్ సమయంలో భారత్ కేవలం తన దేశ ప్రజలకే కాకుండా అనేక దేశాలకు వ్యాక్సిన్లు పంపించి 'విశ్వగురు'గా పేరుపొందింది.

భద్రత – శాంతి సంరక్షణ:

పహల్గామ్ ఘటన తరువాత పాక్ టెర్రరిస్టులపై భారత వైమానిక దళాలు ప్రతీకారం తీర్చడాన్ని పిట్టా శ్రీనివాసరెడ్డి ప్రశంసించారు. దేశానికి భద్రత కల్పించడంలో భారత బలగాల ధైర్యం ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిందన్నారు.

శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలు:

"భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం దేశ ప్రజలకు గర్వకారణం. ఆయన సంకల్పంతో దేశం మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగబోతోంది. మోదీ పాలనలో ప్రతి పేదవాడికి తలుపు దగ్గర హక్కుల వేదికను తీసుకువచ్చారు. ఇది ఒక నాయకుడి శ్రమ, దృఢ సంకల్పం, స్వచ్ఛమైన పాలనకు చక్కటి ఉదాహరణ."

11 ఏళ్ల మోదీ పాలనలో దేశం రాజకీయంగా, ఆర్థికంగా, ఆధ్యాత్మికంగా ఒక కొత్త దిశగా సాగిపోతోంది. ఒక మధ్యతరగతి వ్యక్తి విశ్వనాయకుడిగా మారిన ఈ ప్రస్థానం కొత్త తరానికి స్ఫూర్తిదాయకం. ప్రజల ఆశీర్వాదం, మోదీ సంకల్పం కలిసినప్పుడు దేశం ఎలా అభివృద్ధి చెందుతుందో మోదీ పాలన అది సాక్ష్యంగా నిలుస్తోంది. అభివృద్ధి చెందుతుందో మోదీ పాలన అది సాక్ష్యంగా నిలుస్తోంది.

## ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యంలో "ఉన్నత భారత్" కార్యక్రమం....






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్,06 నివాస్ న్యూస్ ప్రతినిధి:– జవహర్‌నగర్‌లోని ఆర్మీ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యంలో "ఉన్నత భారత్" కార్యక్రమం భాగంగా, ప్రభుత్వ పథకాలను సాంకేతికంగా మెరుగుపరిచే లక్ష్యంతో పౌరుల మౌఖిక ఆరోగ్య అవసరాలను తీర్చే ఉద్దేశంతో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా సి ఉమా గౌరీ ఆదేశాల మేరకు ఒక-రోజు ఓరల్ / డెంటల్ హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్కాజిగిరిలో డెంటల్ సర్జన్ డా. పి వినోద్ అధ్యక్షతన నిర్వహించగా, డా. మృణాళిని నేతృత్వంలో ఆర్మీ డెంటల్ కాలేజ్ వైద్య నిపుణులు ప్యారామెడికల్ బృందం కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపారు.ల ఈ శిబిరంలో మొత్తం 110 మంది రోగులు దంత / మౌఖిక ఆరోగ్య సేవలను పొందారు. మల్కాజ్గిరి డివిజన్ ఉపజిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి ల డా. శోభా మల్కాజిగిరి పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు

## అది బిఆర్ఎస్ కాదు...! డిఆర్ఎస్ (దయ్యాలరాజ్యసమితి)..!

### కవిత వివాదంపై ముఖ్యమంత్రి స్పందన.

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 6 కేసీఆర్ పై తీవ్ర వ్యాఖ్యలు..! ఆ ఇంటి బిడ్డనే చుట్టూ దయ్యాలు ఉన్నాయని బయటపెట్టినా ఆ దయ్యాల నాయకుడు సమాధానం చెప్పడం లేదు! అది బీఆర్ఎస్ కాదు డీఆరెస్.. భారత రాష్ట్ర సమితి కాదు దెయ్యాల రాష్ట్ర సమితి ఈ కొరివి దెయ్యాలను తెలంగాణ పొలిమేరల వరకు తరిమికొట్టాలి పదేళ్లు దోచుకుతిన్న రాబందులు మమ్మల్ని ప్రశ్నిస్తార ఒక్క నోటీసు ఇస్తేనే ఆయన ఆగమాగం అయితుండు జవాబు చెప్పాల్సింది పోయి విమర్శలు చేస్తుండు ముందు నీ బిడ్డ



అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్ప

# మలేరియా అంతం మనతోనే మలేరియా నిర్మూలనకు కృషి చేయాలి: ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్..

## ఈ నెల 30వ తేదీ వరకు మలేరియా నివారణ మాసోత్సవాలు.





క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి దోమ కాటు ద్వారా వ్యాపించే మలేరియా వ్యాధికి వ్యతిరేకంగా పోరాడేందుకు మలేరియాను నివారించడానికి మరియు ఈ వ్యాధి వ్యాప్తిని అరికట్టటానికి ప్రతి సంవత్సరం జూన్ 1వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు జాతీయ మలేరియా వ్యతిరేక నెలగా వైద్య ఆరోగ్యశాఖ పాటిస్తుందని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ తెలిపారు. శుక్రవారం పలనాడు జిల్లా క్రోసూరు మండలం అనంతవరం గ్రామం లో జాతీయ మలేరియా వ్యతిరేక ప్రదర్శన మరియు మలేరియా వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మలేరియా వ్యాధిలో ముఖ్యంగా తీవ్రమైన జ్వరం, చలి, వణుకు, వాంతులు, తీవ్రమైన తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు ఇలాంటి లక్షణాలు కనిపించిన వెంటనే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ వైద్యశాలలో వైద్య నిపుణులు ను సంప్రదిస్తే ఉచితంగా పరీక్షలు చేసి వైద్యం అందిస్తారని శాంసన్ తెలిపారు రెండు మూడు రోజులకి మించి జ్వరంతో బాధపడుతున్న వ్యక్తులు సమీపంలోని ఆరోగ్య కార్యకర్తను గాని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ను గానీ ఆశా కార్యకర్తను గాని సంప్రదించాలన్నారు దోమల నివారణతో మలేరియా ను నివారించవచ్చు అన్నారు. దోమల నివారణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి. పరిసరాలను వీలైనంతవరకు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతాయి. కాబట్టి నీరు నిల్వ ఉండకుండా వారానికి ఒకసారి ప్రతి శుక్రవారం డ్రైడే విధిగా ప్రజలందరూ పాటించాలి. దోమలు ఇంట్లోకి రాకుండా కిటికీలు, వెంటిలేటర్లకు నెట్ అమర్చుకోవాలి. దోమతెరలు ఉపయోగించాలి.మొక్కల కుండీలు పూల కుండీలలో నీరు ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలి. కూలర్ల లోని నీటిని ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలి. కూలర్లలో నీళ్లు నిల్వ ఉంటే ఆ నీటిలో దోమలు వృద్ధి చెందేందుకు అవకాశం ఏర్పడుతుంది. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మునగోటి పద్మావతి మృతి కమ్యూనిస్టు పార్టీ కి తీరనిలోటు : రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు ..



క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి నిజాయితీ నిబద్ధత విలువలతో కూడిన మానవతా మూర్తి మునగోటి పద్మావతి మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. పెద్దకూరపాడు మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కామ్రేడ్ మునగోటి పద్మావతి సంస్కరణ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి భైరా పట్నం రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ సాటి మనిషి కష్టాన్ని అంచనా వేసి మంచి ఆదర్శవంతమైన ఆలోచన చేస్తూ సాటి మనిషికి సహాయ దృక్పథం వైపు నడుస్తూ వామపక్ష భావజాలాన్ని నాలు దిశల సాటేందుకు తనవంతు కృషి చేసిన పద్మావతిహా భౌతికంగా మన మధ్య లేకపోయినా వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లినప్పుడే ఆమెకు నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళమవుతామని నాగేశ్వరరావు తెలిపారు .సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ భావజాలం అంటే సొంత ఇంటిలగా భావించే పద్మావతి కడవరకు కమ్యూనిస్టుగా కడతేరిన యోధురాలని ఘనంగా నివాళులర్పించారు. అనారోగ్యం సైతం లెక్కచేయక కమ్యూనిస్టు పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని ఏకైక లక్ష్యంతో నిరంతరం తపించిపోయేదని అన్నారు. సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ



కమ్యూనిస్టు పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయుటంలో తన వంతు పాత్ర నిర్వహించిందని ఆ కోణంలోనే కుటుంబ యావత్తు మంచి ఆలోచన నడవడికతో ముందుకు సాగుతూ ప్రజలకు చేరువయ్యారని కొనియాడారు.సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ ఆదర్శవంతమైన ఆలోచనతోహా ఎర్రజెండా స్ఫూర్తితో కమ్యూనిస్టు భావజాలాన్ని నలు దిశల వ్యాప్తిచెయటంలొ.ప్రధాన పాత్ర పోషించారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బెంగళూరు తొక్కిసలాటలో పాఠశాల కరస్పాండెంట్ మృతి : ప్రముఖుల సంతాపం

ఆర్కేనగర్ (బెంగళూరు) : నివాస్ న్యూస్ ప్రతినిధి బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో తిరుప్పూర్ జిల్లా ఉడుమలైకు చెందిన వివేకానంద విద్యాలయ పాఠశాల కరస్పాండెంట్ కామాక్షి దేవి (28) మృతి చెందారు. అవివాహిత అయిన ఆమె బెంగళూరు రామమూర్తినగర్‌లో ఉంటూ అమెజాన్ ఇండియా కంపెనీలో పని చేస్తున్నారు. క్రికెటర్లను చూడటానికి వెళ్లిన ఆమె తొక్కిసలాటలో కిందపడిపోయి తొక్కిసలాటకు గురై ప్రాణాలు విడిచారు. కామాక్షి దేవి మృతదేహాన్ని గురువారం మధ్యాహ్నం ఉడుమలైకు తీసుకొచ్చారు. ఈ విషయమై సినీనటుడు, ఎంఎన్‌ఎం అధ్యక్షుడు కమల్‌హాసన్ స్పందిస్తూ బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాటలోని మృతులకు సంతాపం ప్రకటించారు. ఆయన తన 'ఎక్స్' పేజీలో బెంగళూరులోని విషాద ఘటన అత్యంత బాధాకరమన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరోవైపు డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలత తన ప్రకటనలో 18 ఏళ్ల తర్వాత ఆర్సీబీకి లభించిన విజయోత్సాహం కొనసాగకుండా జరిగిన ఈ దుర్ఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆవేదన



వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షా ఫలితాల్లో కనిగిరి విద్యార్థుల ప్రతిభ

కనిగిరి నివాస్ న్యూస్ ప్రతినిధి ఎన్‌ఎం ఎంఎస్ పరీక్షా ఫలితాలలో కనిగిరి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను చాటారు. ఐదుగురు విద్యార్థులు ఎంపిక అయ్యారు. వై భాగ్యలక్ష్మి 122, ఎన్ వెంకట ధనుష్ 105, ఎన్ బావిష్ 104, మేఘన 72, అజరు కుమార్ 90 మార్కులు సాధించి జాతీయ ఉపకార వేతనానికి ఎంపిక కావడం జరిగింది. ప్రతిభను చాటిన విద్యార్థులను, ఉత్తమ ఫలితాలు సాధించేలా కఅషి చేసిన ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.


# నివాస్ సినిమా న్యూస్

# ఊపేయడానికి సిద్ధమైన హాట్ బ్యూటీ!



అమ్మడు తొలుత ఓ లవ్ స్టోరీతో వచ్చిన సమయంలో పూరి కళ్లలో పడటంతో 'ఇస్మార్ట్ శంకర్' లో చాన్స్ అందుకుంది. 'ఇస్మార్ట్ శంకర్' తో హాట్ బ్యూటీ గా వెలుగులోకి వచ్చిన నభా నటేష్ గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు తొలుత ఓ లవ్ స్టోరీతో వచ్చిన సమయంలో పూరి కళ్లలో పడటంతో 'ఇస్మార్ట్ శంకర్' లో చాన్స్ అందుకుంది. దీంతో నభా అవకాశాలకు దూరమైంది. సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్ గా ఉంటూ అటెన్షన్ డ్రా చేస్తుంది. ఇన్ స్టాలో వెడెక్కించే ఫోటోలతో..భంగిమలతో అలరిస్తుంది. ఈ నేపథ్యంలో తాజాగా బ్యూటీ ఐటం భామగా కొత్త టర్నింగ్ తీసుకుంది. అదీ బాలీవుడ్ లో ఆ ఛాన్స్ రావడం విశేషం. సన్ని డియోల్ హీరోగా గోపీచంద్ మలినేని ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్- పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థలు హిందీలోనే నిర్మిస్తున్నాయి. ఇందులో ఐటం పాటకు పలువురు భామల్ని పరిశీలించి చివరిగా నభా నటేష్ ని ఎంపిక చేసారు. ఈ పాట కోసం హైదరాబాద్ లో ప్రత్యేకంగా ఓ భారీ సెట్ ని సిద్ధం చేసారు. నేటి నుంచే ఆ పాట చిత్రీ కరణ కూడా మొదలవుతుందని సమాచారం. ఇప్పటి వరకూ నభా నటేష్ ఐటం పాటల్లో నటించలేదు. తొలిసారి ఆ రకంగానూ అమ్మడు అదృష్టాన్ని పరీక్షించుకుంటుంది. హీరోయిన్ అవకాశాలు లేని నేపథ్యం లో? మొదలైన ఈ కొత్త జర్నీతోనైనా బిజీ అవుతుందేమో చూడాలి. తెలుగులో చివరిగా డార్లింగ్ చిత్రంలో నటించింది. ఈ సినిమా గత ఏడాది రిలీజ్ అయింది. ఆ తర్వాత మళ్లీ కొత్త ప్రాజెక్ట్ దేనికి సైన్ చేయలేదు.

# ఐకాన్ స్టార్.. 22 ఏళ్ల బ్లాక్ బస్టర్ జర్నీ!




స్టైలిష్ స్టార్ నుంచి నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఐకాన్ స్టార్ వరకు అల్లు అర్జున్ చేసిన సినీ ప్రయాణం ఒక బిగ్ రికార్డ్ అనే చెప్పాలి. స్టైలిష్ స్టార్ నుంచి నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఐకాన్ స్టార్ వరకు అల్లు అర్జున్ చేసిన సినీ ప్రయాణం ఒక బిగ్ రికార్డ్ అనే చెప్పాలి. 2003లో గంగోత్రితో అరంగేట్రం చేసిన బన్నీ, మొదటి సినిమా నుంచే తన ప్రత్యేకతను చాటాడు. తర్వాత వచ్చిన ఆర్య సినిమాతో యూత్ ఐకాన్‌గా నిలిచిన అతడు.. 'బన్నీ', 'దేశముదురు', 'పరుగు', 'ఆర్య 2' లాంటి హిట్ సినిమాలతో తన స్టైల్, డాన్స్, యాక్టింగ్‌కు మాస్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకున్నాడు. బన్నీ ప్రయాణంలో వేదం, జులాయి, సరైనోడు, దువ్వాడ జగన్నాథం, అల వైకుంఠపురములో' వంటి చిత్రాలు నటుడిగా అతన్ని మరో లెవెల్ కు తీసుకు వెళ్లాయి. ఇప్పుడైతే 'పుష్ప' సినిమా అతని కెరీర్‌కు మరింత బూస్ట్ ఇచ్చింది. దర్శకుడు సుకుమార్‌తో కలిసి చేసిన ఈ మాస్ యాక్షన్ డ్రామా రెండు భాగాలుగా తెరకెక్కింది. 'పుష్ప 2: ది రూల్' ప్రపంచవ్యాప్తంగా రూ.1800 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి బన్నీకి పాన్ ఇండియా స్టార్‌డమ్‌ను మరింత పక్కాగా తీసుకువచ్చి అంతే కాకుండా, ఈ సినిమాతో బన్నీ నేషనల్ అవార్డ్ గెలుచుకున్న తొలి తెలుగు నటుడిగా నిలిచాడు. ఇది అతని కెరీర్‌లోనే గోల్డెన్ మైలురాయి. పుష్ప 2 తర్వాత బన్నీ స్పీడ్ మోడ్‌లోకి వెళ్లాడు. ఇంతకాలం ఒకే ప్రాజెక్ట్‌పై ఫోకస్ చేసిన బన్నీ, ఇప్పుడు ఒకేసారి రెండు సినిమాలను ప్లాన్ చేస్తున్నాడు. అట్లీ దర్శకత్వంలో ఓ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్, త్రివిక్రమ్ డైరెక్షన్‌లో ఒక ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా.. రెండూ పాన్ ఇండియా రేంజ్‌లో ప్లాన్ అవుతున్నాయి. రెండు సినిమాలను 2025లో బ్యాక్ టు బ్యాక్ సెట్స్‌పైకి తీసుకురావాలనే తపనతో బన్నీ ముందుకెళు న్నాడు. ఫ్యాషన్, హ్యాండ్‌సమ్‌నెస్, స్టైల్.. ఇలా. బన్నీ యూత్‌లో మాత్రమే కాదు, ఫ్యామిలీ ఆడియన్స్‌లోనూ మంచి క్రేజ్ సంపాదించుకున్నాడు. గత రెండు దశాబ్దాల్లో బన్నీ చేసిన ప్రయోగాలు, విజయాలు చూసిన అభిమానులకు ఇప్పుడు అతనిలో ఉన్న విజన్ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం బన్నీ పాన్ ఇండియా స్టార్స్‌లో అత్యంత బిజీ హీరోగా ఉన్నాడు. 'పుష్ప' క్రేజ్‌ను నిలబెట్టుకోవడమే కాకుండా.. దాన్ని దాటిపోయే విధంగా ప్రాజెక్ట్స్ ప్లాన్ చేస్తున్నాడు. 22 సంవత్సరాల సినీ ప్రయాణంలో ఎన్నో రికార్డులను సాధించిన అల్లు అర్జున్.. మరో రెండు దశాబ్దాలు కూడా అగ్రస్థానంలోనే ఉంటాడని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదు. మరి అట్లీ, త్రివిక్రమ్ సినిమాలతో బన్నీ ఇంకెంత ఎత్తుకు చేరుకుంటాడో చూడాలి.


# మహేష్ ఫ్యాన్స్‌కి బిగ్ గుడ్ న్యూస్..!

అంటే సినిమా కచ్చితంగా 2026 చివర్లో లేదా 2027 లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. మహేష్ బాబు గత ఏడాది సంక్రాంతికి 'గుంటూరు కారం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఏడాది పాటు ప్రీ ప్రొడక్షన్ వర్క్ తర్వాత ఇటీవల రాజమౌళి దర్శకత్వంలో సినిమా షూటింగ్‌కి జాయిన్ అయ్యాడు. హైదరాబాద్‌లో ఒక షెడ్యూల్‌ను పూర్తి చేసిన రాజమౌళి ఇటీవలే ఒడిశాలో రెండో షెడ్యూల్‌ను పూర్తి చేశాడు. మహేష్ బాబు నటిస్తున్న ఈ సినిమాను రాజమౌళి ఎప్పుడు విడుదల చేసేది క్లారిటీ లేదు. కానీ రాజమౌళి గత సినిమాలకు తీసుకున్న టైమ్‌ను చూస్తే మహేష్ బాబు సినిమాకు కూడా కనీసం రెండేళ్లు మేకింగ్‌కు తీసుకునే అవకాశాలు ఉన్నాయి. అంటే సినిమా కచ్చితంగా 2026 చివర్లో లేదా 2027 లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. రాజమౌళి సినిమా కోసం మహేష్ బాబు ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ గ్యాప్ లో మహేష్ బాబు పాత సినిమాలను రీ రిలీజ్ చేస్తున్నారు. అంతే కాకుండా మహేష్ బాబు డబ్బింగ్ చెప్పిన ముఫాసా : ది లయన్ కింగ్ సినిమాను ఆస్వాదిస్తున్నారు. మహేష్ బాబు డబ్బింగ్ చెప్పిన ముఫాసా సినిమాకు తెలుగు



రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున కటౌట్లు ఏర్పాటు చేసిన విషయం తెల్సిందే. ముఫాసా సినిమాకు తెలుగులో మహేష్ బాబు క్రేజ్ కారణంగా మంచి స్పందన దక్కింది. భారీ వసూళ్లు సాధించిన సినిమాగా ముఫాసా హాలీవుడ్ సినిమాల సరసన నిలిచింది. థియేట్రికల్ రిలీజ్‌లో హిట్ అయిన ముఫాసాను ఎప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ చేస్తారా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ఏడాది డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముఫాసా సినిమాను ఎట్టకేలకు ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు.

# రంగు రంగు రెక్కల సీతాకోక చిలుక..!



బాలీవుడ్ లో కొంతమంది భామలు రెగ్యులర్ గా వార్తల్లో ఉండాలని ఆరాటపడతారు. అలా ఉంటేనే అవకాశాలు వస్తాయన్న ఆలోచన కూడా ఉంటుంది. అందుకే ప్రతి విషయంలో తమ సందడి అందరికి తెలిసేలా చేస్తారు. స్టార్ ఫ్యామిలీ నుంచి వచ్చిన వారైతే ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటారు. మీడియా అటెన్షన్ మొత్తం వారి మీదే ఉండేలా చూసే బాలీవుడ్ స్టార్స్ లో శ్రీదేవి తనయ జాన్వి కపూర్ ఒకరు. వరుస సినిమాలతో సందడి చేస్తున్న అమ్మడు రెగ్యులర్ గా వార్తల్లోనూ ఉంటుంది. రీసెంట్ గా మిలి సినిమా ప్రమోషన్స్ కోసం మరింతగా చురుగ్గా పాల్గొన్నది జాన్వి. అక్కడ ఇక్కడ అనే తేడా లేకుండా ఎక్కడ పడితే అక్కా జాన్వి సినిమా ప్రమోషన్స్ చేస్తూ వచ్చింది. హీరోయిన్ గా నటించడమే కాదు ప్రమోషన్స్ లో కూడా తను పాల్గొంటూ సినిమాకు సపోర్ట్ గా నిలుస్తుని. మిలి సినిమా తండ్రి బోనీ కపూర్ నిర్మించడం వల్ల సినిమా మీద ఇంకా ఎక్కువ శ్రద్ధ చూపించింది జాన్వి కపూర్. ఫ్రైడే రిలీజైన మిలి సినిమా పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. అయితే ఆల్రెడీ మళయాళ వర్షన్ చూసిన ఆడియన్స్ కి ఈ సినిమా అంతగా ఎక్కకపోవచ్చు. సినిమా ప్రమోషన్స్ కోసమో లేక రెగ్యులర్ గానో కానీ లేటెస్ట్ గా తన లెహంగా కాస్టూం తో ఫోటోలని సోషల్ మీడియాలో షేర్ చేసింది జాన్వి కపూర్.